TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 33 | శుక్రవారం 29 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

బీజేపీ కీలక నిర్ణయం..

## నాలుగు రాష్ట్రాలకు అధ్యక్షుల ప్రకటన..

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు నేడు (గురువారం) పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది.



2

## సీబీఎస్ఈ మూల్యాంకనంలో తప్పులు దొర్లాయి: విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



## దేశవ్యాప్తంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు..

### మత సామరస్యాన్ని చాటిన వేడుకలు

త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగను దేశవ్యాప్తంగా ముస్లింలు ఇవాళ (గురువారం) అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మసీదులు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. దేశంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు, స్థానిక యంత్రాంగాలు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి.

వార్త 2లో

## సీఎం పదవికి సిద్ధరామయ్య

# రాజీనామా



- తన నివాసంలో సిద్ధరామయ్య అల్పాహార విందు
- విందులో ఉప ముఖ్యమంత్రి డీకేతో పాటు మంత్రులు
- కేబినెట్‌ను రద్దు చేస్తున్నట్టు వెల్లడి
- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాళ్లు మొక్కిన డికె
- గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య
- జాతీయ రాజకీయాల్లోకి రావాలని సూచించిన రాహుల్
- జాతీయ రాజకీయాల్లోకి రాలేనని చెప్పిన సిద్ధరామయ్య



కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేయబోతున్నారంటూ ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం ఉదయం మంత్రులకు తన నివాసంలో సిద్ధరామయ్య అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన రాజీనామా విషయంలో హైకమాండ్ నిర్ణయాన్ని సహచర మంత్రులకు సిద్ధరామయ్య చెప్పారు. కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కేబినెట్‌ను రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు. అల్పాహార విందు సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాళ్లు మొక్కారు. తర్వాత ఆయనను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

వార్త 2లో



## చివరి గింజ వరకు

# ధాన్యం కొనుగోళ్లు

- తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి
- జూన్ 6 వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతాయి
- హమాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో ఆలస్యం..
- ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర
- మంత్రి వివేక్ వెంకటస్వామి

2



తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళుచేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు.



2

## ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి కోమటిరెడ్డి

బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగనిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఇదని వ్యాఖ్యానించారు.

## పేదల ఇండ్లపై బుల్డోజర్‌తో

# కూలగొడుతున్న క్రూరులు

హైదరాబాద్:

ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ బిఆర్ఎస్ ది అని కెటిఆర్ తెలిపారు. సవాళ్లు చేయడం.. పారిపోవడం నీతిలేని కాంగ్రెస్ నేతలకు అలవాటు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశామని, డబ్బా ఇండ్లు కాదని..డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించామని తెలియజేశారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని.. ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? అని ప్రశ్నించారు. శపథం చేయడం కాదని..చేతనైతే చేసి చూపించండి అని అన్నారు. హైదరాబాద్ లో లక్ష డబుల్ బెడ్



రూం ఇండ్లు నిర్మించిన ఘనత బిఆర్ఎస్ ది అని తాము కట్టిన ఒక్కో ఇల్లు 7 ఇందిరమ్మ ఇండ్ల తో సమానం అని కొనియాడారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అంతకు మించి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టండి అని గృహ నిర్మాణ యజ్ఞం చేసిన నిర్మాతలం తాము అని కెటిఆర్ పేర్కొన్నారు. గృహ మేధ యాగం చేస్తున్న విధ్వంసకులు కాంగ్రెస్ అని విమర్శించారు. ఇటుకలు పేర్చి ఇండ్లు కట్టింది తాము అని పేదల ఇండ్లపై బుల్డోజర్ ఎక్కించి కూలగొడుతున్న క్రూరులు కాంగ్రెస్ వారు అని మండిపడ్డారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇండ్లు.. పడగొట్టిన ఇండ్లపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. తమకు తెలుసు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం తెలుసు అని ఆత్మాభిమానంతో బతకడం తెలుసు అని కెటిఆర్ అన్నారు. ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టే చిట్కాలు తమకు తెల్వదని, బ్లాక్ మెయిల్ దందాలు చేసి దండుకునే లాండ్ గేమ్స్ తెల్వదని అన్నారు.



## రైతన్నల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం: మహేశ్వర్ రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. ఈరోజు (గురువారం) కడెం మండలంలో 'రైతు గోస- బీజేపీ భరోసా యాత్ర' నిర్వహించారు. పెద్దూర్‌తండాలో వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు పరిశీలించారు.

# బీజేపీ కీలక నిర్ణయం.. నాలుగు రాష్ట్రాలకు అధ్యక్షుల ప్రకటన..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు నేడు (గురువారం) పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాను నియమించింది. పంజాబ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కేవల్ సింగ్ ధిల్లాన్ పేరును ప్రకటించింది. హరియాణా అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బీజేపీ అధ్యక్షుడిగా అభిషేక్ దేబ్‌రాయ్‌ను నియమించింది.

# దేశవ్యాప్తంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు..

## మత సామరస్యాన్ని చాటిన వేడుకలు

న్యూఢిల్లీ,

త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగను దేశవ్యాప్తంగా ముస్లింలు ఇవాళ (గురువారం) అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మసీదులు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. దేశంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు, స్థానిక యంత్రాంగాలు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత -- సోదరభావం చాటిన భక్తులుఢిల్లీలోని చరిత్రాత్మక జామా మసీదు, ఫతేపురి మసీదులతో పాటు ప్రధాన ఈద్గాల వద్ద వేలాది మంది నమాజ్ చేశారు. ప్రార్థనల అనంతరం భక్తులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఢిల్లీ జాయింట్ పోలీస్ కమిషనర్ మధుర్ వర్మ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ.. ఇప్పటివరకు పండుగ వేడుకలు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా అత్యంత ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

### ఉత్తరప్రదేశ్‌లో గంగా-జమునా తెహజీబ్

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో హిందూ-ముస్లింల మధ్య ఉన్న శతాబ్దాల నాటి మత సామరస్యం మరోసారి కనిపించింది. ఇక్కడి ఒక స్థానిక దేవాలయం, ఈద్గా ఒకే ఉమ్మడి గోడను పంచుకుంటున్నాయి. ఆలయ నిర్వాహకుడు ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. 'తరతరాలుగా ఇక్కడ హిందూ, ముస్లింలు ఎంతో సామరస్యంగా జీవిస్తున్నారు. ఒకవైపు ఆలయంలో పూజలు, మరోవైపు ఈద్గాలో నమాజ్ ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా జరుగుతాయి' అని పేర్కొన్నారు.

### రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు

రాజస్థాన్: అజ్మీర్‌లోని ప్రపంచ ప్రసిద్ధ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాలో ఈ తెల్లవారుజామున 'జన్నతీ దర్వాజా'ను తెరిచారు. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రార్థనలు చేయడానికి దేశం నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చారు.పశ్చిమ బెంగాల్: చందన్‌నగర్



పోలీస్ కమిషనర్ సునీల్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో ప్రశాంతత కోసం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ , ఎమర్జెన్సీ ఫస్ట్ రెస్పాన్స్ బృందాలతో పాటు 12 కంపెనీల సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో కాకుండా నిర్దేశిత ప్రాంతాల్లోనే ఖుర్బానీలు నిర్వహించేలా, మాంసం పంపిణీ చేసేలా



కమ్యూనిటీ నాయకులతో 22 సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏపీలోని విజయవాడ, కర్నూలు, గుంటూరు, కడప వంటి ప్రధాన నగరాల్లోని ఈద్గాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మత గురువులు (ఇమామ్‌లు) ప్రత్యేక ప్రార్థనలు చేయించి, పండుగ విశిష్టతను, ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు. పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో మత సామరస్యం ఉట్టిపడింది. ముస్లిం సోదరులకు హిందూ బంధువులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజ్ పూర్తయిన తర్వాత ముస్లింలు తమ ఇళ్లలో సాంప్రదాయబద్ధంగా 'ఖుర్బానీ' (బలి) ఇచ్చి, ఆ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి బంధువులకు, మిత్రులకు, పేదలకు పంపిణీ చేశారు.



# సీఎం పదవికి సిద్దరామయ్య రాజీనామా

తన నివాసంలో సిద్దరామయ్య అల్పాహార విందు

విందులో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు మంత్రులు

కేబినెట్‌ను రద్దు చేస్తున్నట్టు వెల్లడి

ముఖ్యమంత్రి సిద్దరామయ్య

కాళ్లు మొక్కిన డికె

గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్దరామయ్య

జాతీయ రాజకీయాల్లోకి రావాలని సూచించిన రాహుల్

జాతీయ రాజకీయాల్లోకి రాలేనని చెప్పిన సిద్దరామయ్య

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా చేయబోతున్నారంటూ ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం ఉద యం



మంత్రులకు తన నివాసంలో సిద్దరామయ్య అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన రాజీనామా విషయంలో హైకమాండ్ నిర్ణ యాన్ని సహచర మంత్రులకు సిద్దరామయ్య చెప్పారు. కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కేబినెట్‌ను రద్దు చేస్తున్నట్టు వెల్లడిం చారు. అల్పాహార విందు సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. ముఖ్యమంత్రి సిద్దరామయ్య కాళ్లు మొక్కారు. తర్వాత ఆయనను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. కాగా, సిద్దరామయ్య రాజీనామా లేఖను సమర్పించటం కోసం ఇప్పటికే గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. ఈ రోజు ఉదయం ఆయన తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పించడానికి సిద్ధమయ్యారు. అయితే, గవర్నర్ అందుబాటులో లేరు. నిన్న రాత్రి 10:30 గంటలకు ఆయన ముంబై వెళ్లారు. మధ్యాహ్నం బెంగళూరుకు రానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సిద్దరామయ్య గవర్నర్‌కు రాజీనామా లేఖ సమర్పించనున్నారు.

### సిద్దరామయ్యకు రాజ్యసభ?

సిద్దరామయ్యను రాజీనామా చేయాలని కోరిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆయనకు పలు ఆఫర్లను ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజ్యసభ టికెట్ ఇస్తామని, జాతీయ రాజకీయాల్లోకి రావాలని సూచించినట్లు సమాచారం. అంతేకాదు.. సిద్దరామయ్య కుమారుడు యతీంద్రకు క్యాబినెట్‌లో చోటు కల్పిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. తాను జాతీయ రాజకీయాల్లోకి రాలేనని, హిందీ సమస్య కానుందని రాహుల్‌తో సిద్దరామయ్య అన్నారట. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠ రేపుతోంది.

# సీబీఎస్ఈ మూల్యాంకనంలో తప్పులు దొర్లాయి:


## విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

సీబీఎస్ఈ ఫలితాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. సీబీఎస్ఈ మూల్యాంకనంలో తప్పులు దొర్లినట్టు అంగీకరించారు. ఆ తప్పులకు తానే బాధ్యత వహిస్తున్నానని ధర్మేంద్ర ప్రకటించారు. సీబీఎస్ఈ 12వ తరగతి పత్రాల రీ-వాల్యుయేషన్‌కు ఆదేశించారు. విద్యార్థులెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఓఎస్ఎమ్ విధానంలో లోపాలున్నాయని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు, రీవాల్యుయేషన్ ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ ఏడాది సీబీఎస్ఈ ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ విధానంలో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. పరీక్షలు రాసిన 17లక్షల మంది విద్యార్థుల్లో ఏకంగా 4,04,319 మంది తమకు సంబంధించిన జవాబు పత్రాల స్కాన్ కాపీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జవాబు పత్రాల స్కాన్ కాపీల్లో చాలా వరకు పత్రాలు అస్పష్టంగా (బ్లర్) కనిపిస్తుండగా.. మరి కొంతమంది విద్యార్థులకు ఏకంగా వేరొకరి జవాబు పత్రాలు దర్శనమిస్తున్నాయి.






Happy wedding anniversary.May god bless you and your family.Golla ramesh Anveshanethram editorSenior journalist leader.


# ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ, అన్వేషనేత్రం ప్రతినిధి

బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగనిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఇదని వ్యాఖ్యానించారు. నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. బక్రీద్ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని... ఇది మానవాళికి ఒక గొప్ప జీవన సందేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'భారత్ జోడో' యాత్ర చేపట్టారని ప్రస్తావించారు. అన్నివర్గాలు, అన్నిమతాల ప్రజలు సమానమేనని, అందరు కలిసి మెలిసి ఉండాలనే గొప్ప సందేశంతో 'భారత్ జోడో' యాత్ర చేశారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించడంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అనడానికి ఇది ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. నల్గొండలో మతసామరస్యానికి, గంగా - జమునా - తెహజీబ్‌కు నిలువెత్తు సాక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.


- త్యాగం, కరుణ, సోదరభావం నిండిన ఈ పవిత్ర పండుగ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు.

అన్వేషనేత్రం

## ఎన్టీఆర్ జీవితం భావితరాలకు ఆదర్శం

**తెలుగుజాతి ఆదరభిమానాలను గెలిచిన మహానటుడు ఎన్టీఆర్**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్ది రెడ్డి రాజా**

**నేరేళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 28 (అన్వేషనేత్రం)::**

మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, సినీ నటులు నందమూరి తారక రామారావుకు వచ్చే జయంతి వరకు భారతరత్న ఇవ్వాలని, ఆయన జీవితం భావి తరాలకు ఆదర్శప్రాయమని తెలుగు జాతి ఆధర అభిమానాలను గెలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అభిమాని, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని నల్లాల బావి చౌరస్తా నందు డిసిసి కార్యదర్శి, ఎన్టీఆర్ అభిమాని నేరేళ్ళ మధు గౌడ్





ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లకు పైగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని దేవుడి పాత్ర ఏదైనా ఆ పాత్రకు వన్నె తేవడమే కాక, ఆ రూపం నిజమైన దేవుడేనని నమ్మేంతగా పాత్రలో ఒదిగిపోయే వ్యక్తి ఎన్ టి ఆర్ అని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల అవస్థలను తెలుసుకుని తాలుకాలను రద్దు చేసి, మండలాలుగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవంగా భావించే వ్యక్తి ఆయన అని, క్రమశిక్షణకు మారుపేరు, ఆయన పేరంటేనే ఒక విప్లవం అని పేర్కొన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సేవలను గుర్తించి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ భారతరత్న ఇవ్వాలన్నారు. తెలుగు జాతి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్, డిసిసి కార్యదర్శి షేక్ మీరా, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలెబోయిన నర్సయ్య, కొండగడపల సూరయ్య,శ్రీపాది శంకర్, పొదిళ హరి, జితేందర్, బాణాల హరి, ఉపేందర్,ఎల్గూరి వెంకటేశ్వర్లు, కొండా రాజేష్, నేరెళ్ల నరేష్, జాని మీయా, గుణగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర బక్రీద్ పండుగ శుభాకాంక్షలు!

త్యాగ నిరతికి, దైవభక్తికి, కరుణకు సమున్నత సందేశం ఇచ్చే పండుగ బక్రీద్.
అల్లాహ్ పట్ల అచంచలమైన విశ్వాసాన్ని, తోటివారికి సహాయం చేయాలనే త్యాగ గుణాన్ని ఈ పవిత్ర పండుగ మనకు గుర్తుచేస్తుంది. సమాజంలో శాంతి, సోదరభావం మరియు కరుణ మరింతగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రాష్ట్రంలోని మైనారిటీ సోదరుల సంక్షేమానికి, వారి హక్కుల రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.ఈ పండుగ కాంతి ప్రతి




ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆ అల్లాహ్‌ను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ..
అందరికీ ఈద్ ముబారక్!
మీ
చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు

# అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ టెక్నాలజీతో కేన్సర్ వ్యాధి నుండి పూర్తి విముక్తి

## ఆధునిక క్యాన్సర్ వైద్య విజ్ఞానానికి నిదర్శనం డా. నివాలికా రాజమోని

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం మే 28:**

అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతతో ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లకు విజయవంతమైన చికిత్స మలక్ పేట్ యశోదా హాస్పిటల్స్ వైద్యబృందం ఘన విజయం రోగికి రెండేళ్లనుండి కేన్సర్ వ్యాధినుండి పూర్తి విముక్తి....అత్యంత విశేషమైన వైద్య విజయంగా, యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ వైద్యులు ఒకే సమయంలో రెండు వేర్వేరు ప్రాథమిక క్యాన్సర్లు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్),ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడిన 64 ఏళ్ల మహిళకు అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ,మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించారు.చికిత్స పూర్తై రెండేళ్లు గడిచిన తరువాత నిర్వహించిన తాజా పిఈటి- సిటీ స్కాన్‌లో ఎటువంటి క్యాన్సర్ ఆనవాళ్లు కనిపించకపోవడంతో రోగి పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ మహిళ మొదటగా పీవీ బ్లీడింగ్ సమస్యతో వైద్యులను సంప్రదించగా, బయట ఆసుపత్రిలో టోటల్ అబ్డామినల్ హిస్టరెక్టమీ విత్ బైలేటరల్ సల్పింగో-ఓఫరెక్టమీ శస్త్రచికిత్స జరిగింది.అనంతరం నిర్వహించిన హిస్టోపథాలజీ పరీక్షల్లో గర్భాశయ ముఖద్వారంలో స్క్వామస్ సెల్ కార్సినోమా నిర్ధారణ కావడంతో, తదుపరి చికిత్స కోసం ఆమెను యశోద హాస్పిటల్స్,మలక్‌పేట్‌కు రిఫర్ చేశారు.పరీక్షలో రెండో క్యాన్సర్ గుర్తింపు క్యాన్సర్ స్టేజింగ్ కోసం యశోద హాస్పిటల్స్‌లో నిర్వహించిన పిఈటి- సిటీ స్కాన్‌లో ఊహించని విధంగా ఎడమ ఊపిరితిత్తి దిగువ భాగంలో మరో అనుమానాస్పద గడ్డతో పాటు లింఫ్ నోడ్ ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా బయటపడింది. అనంతరం నిర్వహించిన సిటీ-గైడెడ్ బయాప్సీ,నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ పరీక్షల ద్వారా ఇది పాజిటివ్ లంగ్ అడెనోకార్సినోమా అనే రెండో ప్రాథమిక క్యాన్సర్ అని నిర్ధారితమైంది.ఈ కేసును వైద్యులు గర్భాశయ ముఖద్వార, ఊపిరితిత్తులలో ఒకేసారి ఏర్పడిన అత్యంత అరుదైన 'సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ క్యాన్సర్స్' కేసుగా గుర్తించారు.అత్యాధునిక మల్టీడిసిప్లినరీ చికిత్స డా. నివాలికా రాజమోని, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్,డా. ఎల్. రోహిత్ రెడ్డి, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ పర్యవేక్షణలో రోగికి రెండు క్యాన్సర్లకూ ఒకేసారి సమగ్ర మల్టీ-మోడాలిటీ చికిత్స అందించారు.అందించిన చికిత్స:
? ఊపిరితిత్తులు,పెల్విక్ ప్రాంతాలకు ఒకేసారి అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ ? ఊపిరితిత్తుల గడ్డకు రాడికల్ రేడియేషన్ థెరపీ? పెల్విస్ ప్రాంతానికి అడ్జువెంట్ రేడియేషన్




థెరపీ ? ఎక్స్‌టర్నల్ బీమ్ రేడియేషన్ థెరపీ అనంతరం వెజైనల్ బ్రాకీథెరపీ ? రేడియేషన్‌తో పాటు సమాంతరంగా కీమోథెరపీ
? రేడియేషన్ అనంతరం అడ్జువెంట్ కీమోథెరపీ ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణ కోసం దీర్ఘకాలిక లక్ష్యిత చికిత్సగా గెఫిటినిబ్ మాత్రలు
ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇమేజ్-గైడెడ్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా వైద్యులు అధిక మోతాదులో రేడియేషన్‌ను కచ్చితంగా క్యాన్సర్ ప్రాంతాలకు మాత్రమే అందిస్తూ, చుట్టుపక్కల ఆరోగ్యకర అవయవాలను రక్షించగలిగారు.అద్భుతమైన ఫలితం
ఒకేసారి రెండు క్యాన్సర్లకు తీవ్రమైన చికిత్స అందించినప్పటికీ రోగి ఎటువంటి పెద్ద సమస్యలు లేకుండా చికిత్సను విజయవంతంగా పూర్తిచేసిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం చికిత్స పూర్తై రెండేళ్లు గడిచినా ఆమె పూర్తిగా ఆరోగ్యంగా, ఎటువంటి లక్షణాలు లేకుండా ఉన్నారని, తాజా పిఈటి- సిటీ స్కాన్‌లో కూడా వ్యాధి ఆనవాళ్లు కనిపించలేదని వెల్లడించారు.వైద్యుల వ్యాఖ్యలు యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. నివాలికా రాజమోని మాట్లాడుతూ ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లకు చికిత్స అందించడం అత్యంత క్లిష్టమైన విషయం. వ్యాధిని అదుపులో పెట్టేంత శక్తివంతమైన చికిత్స అందించడంతో పాటు రోగి శరీరంపై అధిక భారం పడకుండా జాగ్రత్తపడాలి.అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా ఊపిరితిత్తులు, పెల్విక్ ప్రాంతాలను అత్యంత కచ్చితత్వంతో టార్గెట్ చేయగలిగాం.రెండేళ్ల తరువాత కూడా రోగి పూర్తిగా క్యాన్సర్ ఫ్రీగా ఉండటం ఆధునిక క్యాన్సర్ వైద్య విజ్ఞానానికి నిదర్శనం." అని అన్నారు.యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. ఎల్. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రెండు ప్రాథమిక క్యాన్సర్లను ఒకేసారి ఎదుర్కోవాలంటే సమన్వయంతో కూడిన మల్టీడిసిప్లినరీ వైద్య విధానం అవసరం. కీమోథెరపీ, ప్రెసిషన్ రేడియేషన్, అడ్జువెంట్ చికిత్స, లక్ష్యిత థెరపీ అన్నింటినీ సమర్థవంతంగా సమన్వయం చేయడం ద్వారా పూర్తి స్థాయి వ్యాధి నియంత్రణ సాధించగలిగాం. ఆధునిక లక్ష్యిత చికిత్సలు, అత్యాధునిక ఆంకాలజీ సేవల సమ్మిళిత ఫలితమే ఈ విజయవంతమైన రికవరీ." అని తెలిపారు.ఆసుపత్రి యాజమాన్యం ప్రకటన యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ ఈ కేసు ద్వారా కింది అంశాలు స్పష్టమయ్యాయని తెలిపింది:గర్భాశయ ముఖద్వార,ఊపిరితిత్తుల డ్యూయల్ క్యాన్సర్లకు విజయవంతమైన చికిత్స అత్యాధునిక పిఈటి - సిటీ ఇమేజింగ్,బయాప్సీ నిర్ధారణ ప్రాముఖ్యత మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ బలాన్ని యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక రేడియేషన్ ఆంకాలజీ సౌకర్యాలు.ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ ఇలాంటి క్లిష్టమైన డ్యూయల్ క్యాన్సర్ కేసులో రెండేళ్లపాటు వ్యాధి రహిత ఫలితాన్ని సాధించడం యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన ఆంకాలజీ బృందాలతో రోగి కేంద్రిత వైద్య సేవలను అందిస్తున్నదానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి:పిడమర్తి రవి

జూన్ 21న ఇంద్ర పార్క్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని



విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు ఈరోజు వనపర్తి పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉల్యంకొండ రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మరియు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు అదేవిధంగా పింఛన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో జూన్ 21న చేపట్టిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల సత్యం, ఓయు జేఏసీ అధ్యక్షులు ఎం రహీం, అన్వర్ పి యు జేఏసీ నాయకులు, ప్రజా వాగ్గేయకారులు రాజారాం ప్రకాష్, తెలంగాణ గాంధీ యాదగిరి,ఎజీూ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ముప్పారం కుమార్, రోడ్డ నిరంజన్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం విడుదల చేసిన మోత్కుపల్లి

జూన్ 21 2026 నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహ విడుదల చేశారు. ఈరోజు కొత్తకోట పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసి ఉద్యమకారుల సమ్మేలను కరపత్రం విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పింఛన్ మరియు గుర్తింపు కార్డు ఇవ్వాలి అని ప్రధాన డిమాండ్తో ఈనెల 21న ఇందిరా పార్క్ లో తెలంగాణ



ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముంజ గళ్ళ విజయ్, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ముపురి కుమార్, మీసాల మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు ఇవ్వాలి:డాక్టర్ పిడమర్తి రవి

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అదేవిధంగా ఉద్యమకారులకు పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం ఆధ్వర్యంలో



నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన సమ్మహాక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించిన పిడమర్తి రవి జూన్ 21న ఇందిరా పార్కులో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని వేలాది మంది ఉద్యమకారులు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరవుతారని అన్నారు. ఇంక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రాములు నాయక్, ధర్మరాజు, గుడిపల్లి రవి, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, జయశంకర్, దీూఖీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, పోలే నరేందర్, గుడిపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పల్లెల ఆర్థిక పరిపుష్టికి బక్రీద్ భరోసా




భారతీయ ముస్లిములు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈదుల్ అజ్హా (బక్రీద్) కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదు. పండుగ దేశ గ్రామీణ ఆర్థిక చక్రానికి ఒక శక్తివంతమైన ఇంధనం. కోట్లాది రూపాయల లావాదేవీలు, లక్షలాది రైతు కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తుంది. అన్నార్తుల ఆకలి తీర్చే అన్నదానం చేసే పండుగే బక్రీద్. బక్రీద్ ఒక సామాజిక ఆర్థిక విప్లవం లాంటిది. పల్లెటూరి పచ్చని పొలాల గట్లమీద మేకల మందను కాచుకునే పేద రైతుముఖంలో చిరునవ్వు, నగరపు సంతల్లో సందడిగా సాగే వ్యాపార లావాదేవీలు.. వీటన్నింటి వెనుక ఉన్న అదృశ్యశక్తి బక్రీద్. భారతదేశంలోని సుమారు 20 కోట్ల మంది ముస్లింలు జరుపుకునే ఈ పండుగ, భారత జిడిపిపై చెరిపివేయలేని ముద్రవేస్తుంది. పండుగ సందర్భంగా రూ. 4 లక్షల కోట్ల అక్షయ పాత్ర నిర్వహిస్తుంది. రైతు కన్నీరు తుడిచే జీవనాధారం కల్పిస్తుంది.

ఆకలి తీర్చే అన్నదానం, అనుబంధ పరిశ్రమల జోరు అంకెల్లో చూస్తే ఈ పండుగ ప్రభావం తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగక తప్పదు. దేశంలోని ముస్లిం జనాభాలో సుమారు 8 నుంచి 10 శాతం మంది ఈ త్యాగ నిరతి (ఖుర్బానీ)లో భాగస్వాములవుతారని అంచనా. మేక ధర సగటున రూ.20 వేల అనుకున్నా.. సుమారు 2 కోట్ల జంతువుల కొనుగోలు ద్వారా దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల సంపద గ్రామీణ ప్రాంతాలకు చేరుతోంది. ఇది ఏ కార్పొరేట్ కంపెనీ ఇవ్వలేని, సాధ్యం కానీ భారీ ఆర్థిక ఊతం. ఏటా 10 మేకలను పెంచే ఒక చిన్న రైతు కుటుంబానికి బక్రీద్ పండుగ సీజన్ పెద్ద ఆదాయ వనరును సమకూరుస్తుంది. ఇలా దేశవ్యాప్తంగా సుమారు 20లక్షల రైతు కుటుంబాలు నేరుగా లబ్ధి పొందుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బక్రీదు రైతుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట సైతం వేస్తుంది. సాగులో నష్టపోయి కుంగిపోయే రైతుకు, ఈ పశుపోషణ ఒక కొండంత అండగా నిలుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోకుండా రైతును కాపాడే ఆర్థిక కవచం లా పండుగ దోహదపడుతుంది. పేదలు, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ ఈ పండుగ ప్రసాదం అందించడం ఇందులోని అసలైన మహిమ, మానవత్వం. ఎంతో విశిష్టత కలిగిన బక్రీద్ పండగపై ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ° పారిశ్రామిక రంగం, సేవా రంగాలు పురోభివృద్ధి సాధిస్తున్నా ఇప్పటికీ వ్యవసాయమే దేశానికి వెన్నెముక. అలాంటి వ్యవసాయ రంగంలో పశుసంపద అనేది గ్రామీణ భారతంలో ఒక చరాస్తి. పశుసంపదలో భాగమైన గొర్రెల సంపదను సమృద్ధిగా పెంచేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండుగపై ప్రత్యేక దృష్టి సారించి, మెరుగైన మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తే బక్రీద్ వంటి పండుగలు దేశ ఆర్థిక వృద్ధికి సోపానాలు అవుతాయి. సమాజంలో విద్వేషాలు లేని వికాసం, విభజన లేని ఆర్థికాభివృద్ధి నేడు ఎంతో అవసరం. బక్రీద్ వంటి పండుగలు కేవలం మతపరమైన వేడుకలుగానే కాకుండా, దేశ సౌభాగ్యానికి దోహదపడే మహత్తరశక్తులుగా గుర్తించినప్పుడే సమ్మిళిత అభివృద్ధి సాధ్యమవుతుంది. పల్లెసీమల ఆర్థిక పరిపుష్టికి ఇదొక గొప్పవరంగా మారుతాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇలాంటి మహత్తరమైన శక్తి కలిగిన బక్రీద్ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ కాపాడాలి. ఒక వేడుకలా జరుపుకోవాలి. మన సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పాలి.

## ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

దుబాయ్:

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

ఇంటర్నెట్ :

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

### టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

### రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

గూగుల్ :

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

### మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# బక్రీద్ పండుగకు నల్లగొండలో భారీ పోలీస్ బందోబస్తు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుభాకాంక్షలు**




**నల్లగొండ,మే 28 (అన్వేషనేత్రం ప్రతినిధి )**

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈద్గా మైదానాలు, మసీదులు మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మార్గ మళ్లింపులు ఏర్పాటు చేయడంతో పాటు కీలక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ పికెట్లు కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రజలందరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వివాదాస్పద పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వదంతులను నమ్మవద్దని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**విలేజ్ పోలీస్ వ్యవస్థ బలోపేతానికి ఆదేశాలు**

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ,మే 28:(అన్వేషనేత్రం ప్రతినిధి )**


ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమీక్షించారు.స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులు, సీజ్ చేసిన వాహనాలు, క్రైమ్ ప్రాపర్టీలు, సీసీ కెమెరాల పనితీరు, కోర్టు సంబంధిత రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు గ్రామస్థాయి సమాచార వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని తెలిపారు.దొంగతనాలు, చోరీలు, ఇతర ఆస్తి నేరాల నివారణకు రాత్రి, పగలు పటిష్ట గస్తీ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా హైవేలు, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన ఎస్పీ.. ప్రజలు అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పి గారి వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బి సీఐ ఆది రెడ్డి,2టౌన్ సీఐ రాఘవ రావు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు, పాల్గొన్నారు.



బక్రీద్ పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణానికి చెందిన మైనార్టీ సోదరులు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మైనార్టీ సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.



నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన గిలకత్తుల శ్రీనివాస్ కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి.,నకిరేకల్ పట్టణానికి చెందిన యాతాకుల భిక్షమయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..











భువనగిరి జిల్లాలోని వంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామ్యేలు గారు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవిచంద్ర, జిల్లా కలెక్టర్, డిసీపీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.




– త్యాగం, కరుణ, సోదరభావం నిండిన ఈ పవిత్ర పండుగ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు.





చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన అంతటి శ్రీకాంత్ కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి.,

2).చిట్యాల పట్టణానికి చెందిన కడారి గణేష్ కుమార్తె – కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి.,

3).రామన్నపేట మండలం సూరారం గ్రామానికి చెందిన మేడి సైదులు కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి.,

4).నార్కెట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో జరిగిన జినుకుల నాగరాజు కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించిన.,

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు...

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 29 (అన్వేషనేత్రం):**

ఈద్గా లో బక్రీద్ పురస్కరించుకుని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. అవసరమైన వారికి సహాయం



చేయడం, పేదలను ఆదుకోవడం బక్రీద్ పండుగ ప్రధాన సందేశమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సోదరభావంతో కలిసి జీవించాలని ఈద్ ఉల్ అజ్హా పండుగ చాటి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





# ఎవరు గెలిచినా వాళ్లకు రెండో కప్పు

తొలి క్వాలిఫయర్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- గుజరాత్ టైటాన్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇక బుధవారం ఎలిమినేటర్? మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్-రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈసారి ప్లేఆఫ్స్?కు అర్హత సాధించి జట్ల మధ్య ఓ ఆసక్తికర పాయింట్ ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్?రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఈ లీగ్?లో టాప్? 4లో నిలిచి ప్లేఆఫ్స్?కు దూసుకొచ్చాయి. ఇక టోర్నీలో ఛాంపియన్?గా నిలిచేందుకు అన్ని జట్లు తీవ్రంగా సన్నద్ధం అవుతున్నాయి. అయితే ఇక్కడే ఓ ఆసక్తికర పాయింట్ దాగి ఉంది. ఈ నాలుగు జట్లలో ఏ ఫ్రాంచైజీ నెగ్గినా, ఐపీఎల్ టైటిల్?ను రెండోసారి దక్కించుకున్న టీమ్?గా నిలుస్తాయి. అంటే గడిచిన 18 సీజన్లలో ఈ నాలుగు జట్లు ఆయా సీజన్లలో విజేతలుగా నిలిచాయన్నమాట!ఐపీఎల్ ప్రారంభ సీజన్? 2008లోనే రాజస్థాన్ అద్భుతం చేసింది.

# ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్‌పై సస్పెన్స్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. లీగ్ దశలో ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్ రెండు జట్లు సమానమైన పాయింట్లతో టేబుల్ లో టాప్-2లో నిలిచాయి. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించడం కోసం జరగబోయే ఈ పోరులో రెండు సమ ఉజ్జీ టీమ్స్ తలపడబోతున్నాయని పాటిదార్ అభివర్ణించాడు. ఈ సీజన్ లో ఇరు జట్లు అద్భుతమైన పర్ఫార్మెన్స్ చూపించాయని చెప్పాడు. మంగళవారం జరిగే మ్యాచ్ రోజున ఏ టీమ్ అయితే తమ ప్లాన్స్ ను గ్రౌండ్ లో పక్కాగా ఇంప్లిమెంట్ చేస్తుందో, అలాగే మ్యాచ్ ప్రెజర్‌ను తట్టుకుని ప్రశాంతంగా ఒత్తిడిని అధిగమిస్తుందో ఆ జట్టునే విజయం వరిస్తుందని రజత్ పాటిదార్ ధీమా వ్యక్తం చేశాడు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA

## ముదిరిన డాన్-3 వివాదం

'ధురంధర్' రెండు భాగాలతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుని కొన్ని రోజులుగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌వీర్. ఇప్పుడు ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్ని రోజులుగా చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం ఇప్పుడు ముదిరింది. ఏకంగా ఈ అగ్ర హీరోపై బ్యాన్ విధించే పరిస్థితికి వచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత డాన్ పాత్రను పోషించాల్సిన రణ్‌వీర్‌పై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో ఆయన హాట్ టాపిక్‌గా మారారు. 2023లో ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్ హీరోగా 'డాన్ 3'ని అధికారికంగా ప్రకటించింది. అప్పుడే ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి పెద్ద సంచలనం సృష్టించింది. అయితే సినిమా తీయడంలో కొంత ఆలస్యం కావడం.. స్క్రిప్ట్‌లో సమస్యలు తలెత్తడంతో రణ్‌వీర్ ఈ చిత్రం నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రణ్‌వీర్ తన డాన్ పాత్రను మరింత డార్క్, హింసాత్మకంగా చూపించాలని కోరుకున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఫర్హాన్ అక్తర్ పాత్రను మార్చడానికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. షూటింగ్ షెడ్యూల్ ఆలస్యం కావడంతో రణ్‌వీర్ అసహనం వ్యక్తంచేస్తూ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు బాలీవుడ్ కథనాలు పేర్కొన్నాయి. 'డాన్ 3' నుంచి తాను వైదొలిగిన తర్వాత దర్శకుడు ఫర్హాన్ అక్తర్‌కు రణ్‌వీర్ రూ.10కోట్లు ఆఫర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అలాగే తన తదుపరి చిత్రం 'ప్రళయ్'లో అక్తర్ నిర్మాణసంస్థకు వాటా ఇవ్వడానికి కూడా ఈ హీరో అంగీకరించారని టాక్ వినిపించింది. అయితే దీనిపై ఎవరూ అధికారికంగా స్పందించలేదు. ఒకవైపు ఈ వార్తలు వస్తోన్న తరుణంలోనే ఈ వివాదంపై ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్‌పై రూ.45 కోట్ల నష్టపరిహారం కోరుతూ లీగల్ నోటీసు జారీ చేసింది. దీంతో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) రణ్‌వీర్‌పై మూడేళ్లు నిషేధం విధించింది.

## కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్ఠాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.



## రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ

### రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం

హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434